ఎం.ఏ.వి.
పిక్చర్సు వారి
మాంగల్యం
రచన: ఆత్రేయ - దర్శకుడు: B. S. నారాయణ
రాజశ్రీ రిలీజ్
MAV

నటీనటులు

కాంతారావు	దేవిక
రామకృష్ణ	రాజశ్రీ
రాజనాల	హేమలత
బాలకృష్ణ	ఋష్యేంద్రమణి
పేకేటి	ఛాయాదేవి
రామకోటి	కమలకుమారి
కె. ఎస్. రెడ్డి	సుశీల, జానకి (జూ)

ప్లే బ్యాక్

పి. సుశీల, జానకి, స్వర్ణలత, పి. బి. శ్రీనివాస్

మాధవపెద్ది, పిఠాపురం నాగేశ్వరరావు

లేబరేటరి — అమ్‌కో స్టుడియో, మద్రాస్ (P.) LTD.

పబ్లిసిటి — భారత్ స్టుడియో, మదరాసు

స్టుడియో — రత్నా, సేలం

★ మాంగల్యం ★

ప్రపంచంలో ప్రతి అంగుళము ప్రేమికుల కన్నీళ్ళతో తడిసిందే. కానీ [illegible] యుగయుగాలూ. లేకుండే భూమినే [illegible]!

సరళకు చదువు, చక్కదనం, సంస్కారం అన్నీ వున్నాయి. కాని అదృష్టమే లేదు. పైగా తమ్ముడొకడున్నాడు. ఎలాగో రామాపురంలోని ఒక సంపన్న గృహంలో అక్కా తమ్ముళ్లు పని వాళ్లుగా చేరారు.

ఆ యింటికి యజమాని లేడు. యజమానురాలే సర్వం. ఆమె కొడుకు కుమార్ పట్నంలో డాక్టర్ పరీక్షకు చదువుతున్నాడు. కూతురు లక్ష్మి సరళతోటిదే.

కుమార్ చదువు పూర్తై, స్నేహితుడు గోపితో కలిసి యింటికి వచ్చాడు. సరళ సౌందర్యమే కాక సౌజన్యం, సహృదయం కుమార్‌ను ఆకర్షించాయి. రాను రాను ఆకర్షణ అనురాగంగా మారింది. ఆ విషయమే అతను సరళకు చెప్పాడు. కాని సరళ - ప్రేమ ఎంతగా [illegible] మాంగల్యం ప్రధానమన్నది. స్త్రీకి మాంగల్యమే శ్రీరామరక్ష అన్నది, అందుకు యీ ఆస్తి, అంతస్తులూ, ఆ [illegible] అన్నది.

కుమార్ - [illegible] యెదుర్కొని నించినా. నిన్ను పెండ్లాడి తీరుతానంటూ ఆమె వ్రేలికి ఉంగరం తొడిగాడు.

లక్ష్మి, గోపిలుకూడా పరస్పర ప్రేమలో పడ్డారు.

ఒకనాడు లక్ష్మి యీ రహస్యాలు తల్లి చెవిలో వేసింది. లక్ష్మి గోపిల వివాహానికైతే తల్లి సంబరపడింది. కాని సరళ

సంబధానికి మండిపడింది. అప్పటి కప్పుడే సరళను వెళ్ళ గొట్టింది.

కుమార్ గోపీలు పట్నంనుంచి వచ్చాక యీ ఘోరం విన్నారు. కాని యెక్కడని వెతకడం?

కోటి, సరళలకు దారిలో ఓ నాటక కంపెనీ మానేజరు శరభయ్య కలిశాడు. పనిచూస్తానని వెంట పెట్టుకు పోయాడు.

ఆ కంపెనీ ప్రొప్రయిటర్ రాజాకు సరళను చూడ్డమే పళ్ళు పులిశాయి. కోటినిమాత్రమే చేర్చుకోమంటున్నా సరళను మొగమోటపెట్టి, సరళ పేరు చంద్రికగా మార్చి, హీరోయిన్ వనేశారు.

కుమార్ కు సర్వం సరళ ధ్యాసే. ఆసుపత్రి మూల బడింది. పెళ్ళిచేసుకోడానికి ఒప్పుకోలేదు

లక్ష్మి గోపీల వివాహం జరిగింది. స్థలం మార్చితే కుమార్ బాగుపడొచ్చునని అత్తవారింటి కెళ్ళే లక్ష్మితో పాటే అంతా మద్రాస్ కు మకాం మార్చారు.

నాటక కంపెనీ రాజా చంద్రికను తన దాన్ని చేసుకోవాలని సతమత మౌతున్నాడు. కాని సరళకు కుమార్ ధ్యాసే. నాటకాలలో సరళ మంచికీర్తి, కావలసినంత డబ్బు సంపాదించింది. యిక కుమార్ తో వివాహానికే ఆటంకమూ వుండదనుకున్నది. అందుకే రామాపురం కాపురం వెళ్ళింది. అక్కడ ఇంటికి పట్టిన తాళం యెదురయింది. మద్రాస్ వెళ్ళారు. మద్రాస్ లో యెక్కడ? యేమైనా కుమార్ ను తెలుసుకుని తీరా లనుకున్నది.

యింతలో మద్రాస్ నుంచి రాజా స్నేహితుడు పాపాలు [illegible]డు. యీ నాటకాలు మద్రాస్ లో ఆడిస్తాడట. శరభయ్య [illegible] పాపాలు ద్వారా కుమార్ ను తెలుసుకోవచ్చునన్నాడు. [illegible]ళతో అంతా మద్రాస్ చేరారు.

పాపాలు గోపీకి పెదతల్లి కొడుకు. పాపాలు చెల్లెలు [illegible]. లతను కుమార్ కిచ్చి చెయ్యాలని గోపీ తల్లి. కుమార్ [illegible] లక్ష్మి అంతా కూడబల్కున్నారు. కాని కుమార్ ససేమి [illegible]కాదన్నాడు. ఆ సంగతి లతకే చెప్పి మన్నించమన్నాడు.

కుమార్ ను వెతికేందుకని పాపాలును పట్టుకొచ్చాడు శరభయ్య. చంద్రిక వెతుకుతున్నది తన కాబోయే బావమరది [illegible]నని పసికట్టాడు పాపాలు.

యింటికి వచ్చేసరికి లత చెప్పింది. కుమార్ తనతో [illegible]హానికి ఒప్పుకోనన్నాడని. పాపాలు భైరవుడయ్యాడు. కోపంతో కుమార్ మీదికి పోయి చెంపదెబ్బ తిన్నాడు. కసి పట్టాడు.

పాపాలు, రాజా కలిశారు. ఆ రాత్రే దొంగతనంగా రాజాచేత మాంగల్యం కట్టించాలనీ, లక్ష్మి ని కూడా తెచ్చి బాధపించి కుమార్ కు ప్రతీకారం చెయ్యాలనీ ప్లాను వేశారు.

పాపాలు ప్లాను ఫలిస్తుందా?

కుమారు భవిష్యత్తేమిటి?

యింతకూ సరళ అదృష్ట మేలా వుంది?

తెరపై చూడండి.

పాటలు

పాట నెం. 1

వగలమారి పడిన బలే - సైన పతారం - అహో
అసలు రంగు బైట బడితె - అంతా లొటారం ||వగ
కన్నె కళ్లు చెంపకునిండ - గుడ్లగూబ నేత్రం - దాని
చెవులు రెండు చెరో ప్రక్క - చేటల మాత్రం ||వగ
కలికి బొమ్మ చెంపసొంపు - పనసపండు పాకం - ఆ
పడచు వాడిన పెదవి ఒంపు - పొరకాయ వాటం ||వగ
ముద్దు గుమ్మ ముక్కు కొద్ది - ఫాక్టరి గొట్టం - ఇక
నోరు తెరవ వూరు నాదంత - డప్పు ఢమారం ||వగ
పిల్ల వాల్లద నిడుపు ఒడుపు - తాచుపాం వాటం - ఆ
వన్నె వయ్యారితో - మన్నయకింకా - ఎపుడు కొంటాటం ||వగ

పాట నెం. 2

కుమార్ & గోపి: అనగనగా ఒక పిలగాడు
అతగాడికి ఒక చెలికాడు

కు: పల్లెల అందం చూడాలంటూ
పట్నం నుంచీ వచ్చాడు
రాగానే అనురాగంలో పడి
రాతిరి నిద్దర కాచాడు

గోపి: పుట్టెడు చదివి పట్నంనుంచీ
పుట్టినింటికి వచ్చాడు
తీరని దాహంవేసి రాతిరి
తికమక పడుతూ వున్నాడు

కు: పడుచు పిల్ల కనపడగానే
ఐస్త్రీ కోతలు కోసాడు

గో: పనిమనిషేగద ఫరవాలేదని
ప్రణయ కావ్యము చదివాడు

కు: భావ కవిత్వం చెప్పాడు

గో: ప్రమాణాలనే చేసాడు

ఇద్దరు: కళ్లు మూసుకొని పెళ్లి చేసుకొని
కమ్మగ వుందామన్నాడు

కు: ప్రేమ నిప్పులో పడ్డాడు

గో: పెళ్లి కిస్తను అడిగాడు

ఇ: ముందుగ నువ్వే నువ్వే ముందర
దొంగలిద్దరం - దొందూ దొందే.

పాట నెం. 3

పటికి ఎదురీదడమే ధీరగుణం
కన్నీటికి తల వంచడమే పిరికితనం ||పటికి||
జీవితం చేదువిషం కాదు - తెగువ
చేయు వారి కమృతమయం కాగలదు ||పటికి||
మరల మరల దొరకనట్టి
వర మీ బతుకు
బ్రతక లేక దాన్ని నీవు
బలి చేయబోకు
చీకటిలో వెలుగున్నది
లోకాన చోటున్నది
జీవించు ఆనందం
నీకు నీవే సాటి ||పటికి||

పాట నెం. 4

గోపి : ఓహో జాబిలి
యిదిగో నా చెలి !
కరమూపు ఒయ్యారాలు
పలకబోయెను జవరాలు

లక్ష్మి : ఓహో! తారకా - విన్నావా వేడుక
చిలిపితనాలు - తొలిరోజు
పలకబోయెను జవరాలు

గో : చెలి చెక్కిలిలో చెంగావి
తెలిపే సంగతులవి యేవి ?

ల : కనుసన్నలలో కదిలేవి
కన్నె పిల్లల కాంతులవి

ల : చిరునవ్వులలో నయగారం
చిలుకరించెను మమకారం

గో : తొంగి చూచు నీ దొంగతనం
తొణికించెనుతే తీయదనం

గో : ఈ వెన్నెలలో వెచ్చదనం
మన జంటను కలిపే మంచితనం
మనసూ మనసూ కలిసే సుదినం
మరపురానిది మధురం మధురం

ల : ఓహో తారకా! విన్నావా వేడుక
గో : ఓహో జాబిలి — యిదిగో నా చెలి

నిన్నే వలచి నిన్నే తలచి
నిముషము యుగముగ సాగినది
నిట్టూర్పులతో వేగినది ।నిన్నే।
మట్టిని వున్న నన్ను చూసి
మాణిక్యమ్మని వెలవేసి
గుణమున్నదని - కులమెందుకని
కోరి నాకు మనసిచ్చిన స్వామి ।నిన్నే।
పేద హృదయమున ప్రేమను నింపి
దాచు కొమ్మని తరలి పోతివి
ఈ పెన్నిధి నీ పద సన్నిధిని
అర్పణచేయని బ్రతుకెందుకని ।నిన్నే।

ట నెం. 6

ప : తాతయ్యా !
కోతయ్యా !
తాండయ్యా కాస్తా!
తాడో పేడో తేల్చేస్తా

: రావే రావే నా సంగూ
నాతో రావే నవరంగూ

ప : వస్తాగాని ఒప్పండి
ఏమిస్తారో మరి తెల్పండి

: కోకలు నగలు తెస్తా; నిను
కొట్టక తిట్టక పూజిస్తా

టి : కోకలన్ని తీసేస్తా
గోల్కొండకు రాణిని

శర : కోతిచ్చినదంతా నేనిస్తా

కోటి : తాతివ్వని దంతా నేనిస్తా

రూప: ఋచేదిస్తే ఋష్యని దోస్తే
ఎవరో అల్లుడు వస్తాయిస్తా

శర : [illegible]
పాడిపోదు [illegible]
కోతలు గొప్ప — చేతలు చొప్ప
నమ్మి చెడకుమా నా సంగా
నష్టేటను నీ పుట్టిని ముంచి
ముసుగిస్తా ఓ ముసలాళ్లు
ఆశలు జాస్తి ఆయువు నాస్తి
నమ్ముకోకుమా నవరంగా

రూప: పడుచువాళ్లు నా పరువం చూచి
ఎగబడితే నువ్వేం చేస్తావు ?

శర : గుమ్మంలేని కోటను కట్టి
కత్తి పుచ్చుకొని కావలి కాస్తా

రూప; ముసలివాళ్లు నా మిస మిస చూచి
గుటకలు మింగితె ఏం చేస్తావు

కోటి: ఏం చేస్తానో చూస్తావా ?
ఏక్ దో తీన్ చార్ పాంచ్
ఒకటి రెండు మూడు నాలు గైదు
ఒన్ను రెండు మూ [illegible] లు అంజి
వన్ టు త్రీ ఫోర్

పాట నెం. 7

వలపు చేయు చిలిపితనాలా ?
వయసుల్లోని కొంటె తనాలా ?
తెలియకున్నది
మనసేమో ...
నిలువకున్నది ! ||వలపు||

చక్కదనాల చుక్క అతడు
చక్కిలిగింతలు కలిగించె
కలల మత్తులో పులికి పడిన
కలువ కన్నియ వికసించె ||ఓహో వలపు||

రోజూ చూచే పూవులు నేడు
కొత్త మోజులు కురిపించె
నిన్న కాచిన చల్లని వెన్నెల
నేడు వెచ్చనై పుడికించె ||ఓహో వలపు||

కో[illegible] గొంతున కొత్త రాగములు
కోరిక తేవో వినిపించె
రేపు రాగల తీపిని తలచి
మాపు సిగ్గుతో పులకించె ||వలపు||

టెక్నిషియన్సు

కథ	ఎ. పి. నాగరాజన్
పాటలు, మాటలు	ఆచార్య ఆత్రేయ
సంగీతం	కె. వి. మహాదేవన్
నృత్యం	సంపత్, చిన్నిలాల్
కెమేరా	ఎస్. చిదంబరం
సౌండ్ రికార్డింగ్	పి. గోవిందనాయర్
పాటల రికార్డింగ్	టి. ఎస్. రంగస్వామి
కళ	ఎమ్. పి. కుట్టియప్ప
మేకప్	కె. ఆర్. రాఘవన్
దుస్తులు	టి. ఏ. మాధవన్
ఎడిటింగ్	ఇ. అరుణాచలం
స్టిల్స్	పి. ఎ. జాన్
స్టూడియో ఇన్‌ఛార్జి	ఎం. ఎ. రాజా
ప్రొడక్షన్ నిర్వహణ	ఎం. ఎ. త్యాగరాజన్

నిర్మాత: **ఎం. ఎ. వేణు**

దర్శకత్వం: **బి. ఎస్. నారాయణ**

అసిస్టెంట్లు

డైరెక్షన్	టి. మాధవ స్వామి, ఎం. ఎ. షరీఫ్
కెమేరా	రాజగోపాల్, జనకవేల్, మల్లాన్
సౌండ్	శ్రీరాములు, రామస్వామి
సెట్టింగ్సు	వి. కుట్టియాచారి
ఆర్టు	జె. ఎల్. సిరిల్
పెయింటింగ్స్	సి. ఎస్. రంగప్పన్, సుందరం
[illegible]	పి. మాణిక్యం, ఎస్. వి. అమృతలింగం
సంగీతం	కందువిళ్ళై / పుహళేంది
పొడక్షన్	ఎస్. వీరాస్వామి